

# కదలిక

వి. రాజారామ మోహనరావు

లక్ష జనాభా వున్న ఆ వూరికి అలంకారంగా ఓ జూట్ మిల్లు ఉంది. మరో వారంలో పన్నెం డేళ్ళొస్తాయి దానికి.

* * *

ఎలక్ట్రిక్ స్థంభం దగ్గర కొచ్చారు గోపాలరావు, నారయ్యా. ఎలక్ట్రిక్ పోల్ మాత్రం వుంది. బల్బ్ లేదు. వెన్నెల తెల్లగా మనుషుల్ని గుర్తు పట్టటానికి వీలుగా వుంది.

''మీరిక్కడ వుండండి....మా ఆడాళ్ళని సినిమాకి పంపేసి వస్తా....'' అన్నాడు నారయ్యా.

''ఇక్కడా....'' అన్నాడు గోపాలరావు చుట్టూ చూస్తూ. స్థంభం పక్కగా ఓ పాకుంది. ఆ చుట్టు పక్కల పాకల వాళ్ళకి అదే టీ కొట్టులా వుంది. గుడ్డి లైటు కూడా లేదు... వేసేసిన తలుపులు ఓ చెక్కబెంచీ తప్ప.

''ఎంతసేపయ్యగారూ ...ఓ క్షణంలో వచ్చేయ్యను! ఆ బెంచీ మీద కూచోండి. అదిగో ఆ కనపడేదే మా పాక....'' అని వేలుతో ముందుకి చూపించాడు నారయ్యా.

వెన్నెల్లో ఆ పాకలు—గోడవునులో గుట్టలుగా పరిచిన జూట్ బేల్సలా కన పడాయి గోపాలరావుకి.

''సరే....'' అన్నట్టు తలూపాడు. తలూపుతూనే నారయ్యా వసుగుడు చూశాడు....చూసి ఓ రెండు రూపాయలు తీసిచ్చాడు గోపాలరావు

అవి అందుకుని ''ఇప్పుడే వచ్చేస్తా బాబుగారూ!'' అని మరోసారి భరోసా చెప్పి ముందుకి నడిచాడు నారయ్యా.

నారయ్యా మురిక్కాలువ తూము దాటి. తొందరగా పాక్కుంటూ పోయే జీవిలాగ ఆ పాకల్లో కలిసి పోయేవరకు అటువేపు చూశాడు గోపాలరావు. తర్వాత చెక్కబెంచీ మీద కూచుందామనుకుని తెల్ల పాంటు గుర్తొచ్చి ఆగిపోయాడు.

సహజంగా అన్నిటికీ తేలిగ్గా చిరాకు పడే గోపాలరావుకి అలా నిలబడటం చిరాకనిపించలేదు.

పది దాటకుండానే మనుషుల సందడి చాలా వరకు తగ్గిపోయిందక్కడ.... రెండు-మూడు గాడిదలు నెమ్మదిగా వెన్నెల పరికిస్తున్నట్టు తూము దాటుతున్నాయి. నారయ్యా తిరిగి రావటానికి కనీసం పది నిముషాలేనా పడుతుందని తెలిసినా ఏం చెయ్యటానికి తోచక అప్పట్నించే ఎదురు చూడటం మొదలెట్టాడు గోపాలరావు.

అయిదు నిమిషాలు గడిచేటప్పటికి కొంచం యిబ్బందిగా అనిపించి సిగరెట్టు వెలిగించాడు. జరగబోయే తంతుని తలచు కుంటూ సిగరెట్ పొగని గట్టిగా పీల్చాడు. సిగరెట్టు పొగలోంచి ఆలోచనలోంచి వేడి వొళ్ళంతా పాకింది.

"ఎంతయినా మగాడి దాటు అరదదంటె ఆ హుషారు వేరు." అనుకున్నాడు ముసి ముసిగా నవ్వుకుంటూ.

వెంకడి పెళ్ళామనో, రంగడి పెళ్ళామనో నారయ్య అనటం గుర్తొచ్చింది గోపాలరావుకి. వాడు తన మిల్లులోనే పని చేస్తాడని కూడా చెప్పాడు నారయ్య. అయినా వాడెవడో గుర్తు తెచ్చుకోవాలని ఎంత ప్రయత్నించినా గుర్తు రాలేదు.

అయిపోయిన సిగరెట్టు పారేస్తుంటే- వెన్నెల. రొదలా దూరం నుంచి మోసు నారయ్య కుడిచెయ్యి బాగా పొడుగ్గా వున్నట్టు కనపడింది గోపాలరావుకి.... నారయ్యకి ఎడం చెయ్యి లేదు. ఇంచు మించు దండవరకు ఆపరేషన్ చేసి తీసేశారు. సన్నగా వేళ్ళాడే చొక్కా అంచులు కనిపిస్తాయి చూసే వాళ్ళకి.

జట్కా తోలుతుండగా బండి తిరగబడి చెయ్యి నజ్జయి పోయిందని కొందరంటారు. నారయ్యలాగే....కాని యింకా కొందరు ఏదో అటువించి ఆడాళ్ళ గొడవలో చిత్తుగా తన్నారని. ఆ తన్నడంలో

---

జీవితాన్ని వ్యాపారంగా మార్చుకొన్న వ్యక్తికి మానసిక బాధలు
కళ్ళారా చూచినా అతనిలో కదలిక జరగదు.
పవిత్రత కూడా వారి దృష్టిలో వ్యాపారమే!

---

కొచ్చిన మాటలు వినపడ్డాయి గోపాలరావుకి.

తూము దాటుతూ ఎవరో యిద్దరాడాళ్ళు రావటం కవిపించింది. వాళ్ళకి పది గజాల దూరంలో నారయ్య కూడా కవిపించాడు. తూము దాటాక వాళ్ళని సాగనంపి వెమ్మదిగా వచ్చాడు గోపాలరావు దగ్గరికి నారయ్య.

"రండి బాబుగారూ! కొంచం ఆలశ్యమయింది....ఆడ మూక ఓ పట్టాన తయారయి చావదు కదండీ...." అన్నాడు.

ఆ మసకవెన్నెల్లో ముందు నడుస్తున్న చెయ్యి పచ్చడయిందని అంటారు. ఈ రెండు రకాల వార్తలు గోపాలరావు విన్నాడు. వాటితో పాటు....

వరాయి చోట తిరిగిన ఆ తల్లీ బాగానే వుంది....దావి మొగుడు....మరోళ్ళు అందరూ బాగానే వున్నారు. వాళ్ళ కాళ్ళు రాలు బాగానే వున్నాయి. మధ్యలో చెయ్యి పోగొట్టుకొన్న వాడు నారయ్య య్యాడు. 'అంతే లోకం తీరు' అని కొందరన్న మాటా విన్నాడు.

ఎంతేనా చెయ్యి పోయాక నారయ్య

జట్కా తోలడం తగ్గిపోయింది ఒంటి చేత్తో బరువులెత్తి బండిలో పెట్టేడు.

"ఏం టండీ... ఉలు కూ-పలుకూ లేకుండా ఏంటో ఆలోచనలో వున్నారు" అన్నాడు నారయ్య.

"అబ్బే ఏం లేదు " అన్నాడు. అంతగా కాకపోయినా ఆతృతగానే వుంది గోపాలరావుకి.

ఇద్దరూ కలిసి తూము దాటుతుంటే నల్లటి వాసన ముక్కు బద్దలు చేసింది. తూము దాటాక యిద్దరూ పాకలున్న పల్లం వేపు నడిచారు.

"ఇక్కడన్నీ పాకలే తప్ప. ఒక్క పెంకుటిల్లైనా లేదే..." అన్నాడు గోపాలరావు - ఏదో వాకటి మాట్లాడాలన్న ధోరణిలో.

"ఫాక్టరీ కూలి వాళ్ళు, రిక్షా వాళ్ళు, బస్తాలు మోసే వాళ్ళు - అందరూ యీ బాపతే. పెంకుటిళ్ళెక్కణ్ణించి వస్తాయి బాబుగారూ" అన్నాడు నారయ్య.

అయివాపు పాకలు. ఓ పెంపుడు పలు పులు. వాడకంనీళ్ళు పోయి నిలవుండి తయారైయిన ఓ పిల్లకాలవ దాటాక నారయ్య పాకొచ్చింది. చూరు నీడలో తలుపుకి వేసున్న తెల్లటి తాళం మెరుస్తోంది. నెమ్మదిగా తాళంతీశాడు నారయ్య. లోపలికెళ్ళి లాంతరు గుమ్మందాకా తీసుకొచ్చి లోపలికి రండి...." అన్నాడు.


లాంతరు వెలుగు పాకంతటికీ విందుగా సరిపోటం లేదు. గుమ్మానికి దగ్గరగా పక్కేసున్న నులక మంచం. పక్కనే వాపా... వాపకిపైగా గుడ్డ ఉయ్యాలా.... ఓ మూల కుండ. కుండకి వెనగ్గా పైన దణ్ణెం యిలా కొన్ని కనపడ్డాయి గోపాలరావుకి.

కూచోండి....దాన్నిప్పుడే పిలుచుకొస్తా...." అన్నాడు నారయ్య మంచం చూపిస్తూ.

గోపాలరావు కూచున్నాక లాంతరు ముక్కాలిపీటమీద పెట్టి నారయ్య బైటి కెళ్ళాడు.

ఇదివర కెప్పుడూ యిలాటి హరికెన్ లాంతర్ల అనుభవం లేదు గోపాలరావుకి. ఎప్పుడు నారయ్య ఎవర్ని పిలుచుకొచ్చినా గోపాలరావు రూముకే తీసుకొచ్చేవాడు. లేకపోతే మరే లాడ్జిరూమో... అక్కడ ఎలక్ట్రిక్ దీపాలేతప్ప ఈ గొడవ వుండేది కాదు. మనిషి ఫలానా అని చెప్తూ నారయ్య తన పాక విషయం కూడా చెప్పాడు. అందుకనే పెద్ద యిబ్బందిగా లేదు. గోపాలరావు మరో సిగరెట్టు వెలిగించి పాకతలుపు చప్పుడుకోసం ఎదురు చూస్తూ కూచున్నాడు.

మరో సిగరెట్టున్నర పైగా తర్వాత పాకతలుపు తోసినచప్పుడు వినిపించింది గోపాలరావుకి. నారయ్య లోపలికొచ్చాడు. వెనకాల మనిషి గుమ్మందగ్గరే ఆగిపోయింది.




“బాబుగారు ...మీరు దాన్ని సెకండ్ షో సినిమా అయే టైముకి ఓ అరగంట ముందే వొదిలెయ్యాలి. లేకపోతే చుట్టు పక్కల దానికి లేనిపోని గొడవొస్తుంది. అదీకాక మా ఆవాళ్ళుకూడా వస్తారు... ”

నారయ్య అన్న మాటకి....“సరే” అన్నట్టు తలూపాడు గోపాలరావు

“ఆ టైముకి నే నొచ్చి తలుపుతడతా ... విసుక్కోకండేం ...” అని నవ్వి వెళ్ళిపోయ్యాడు నారయ్య.

వింతగా కొంగు కప్పుకున్న తను లోపలికొచ్చి పాకతలుపు గొళ్ళెంవేసింది

* *

గంట గడిచేటప్పటికి ముందున్నంత ఎక్సయిటింగ్‌గా అనిపించలేదు గోపాలరావుకి .. అంతా యిదివరకటిలాగే మామూలే అన్న భావన రావటం మొదలైంది. అలా అనిపించటం అంతగా నచ్చలేదు. అందుకని ఏవేనా కబుర్లలో దిగాలనుకున్నాడు.

అంతవరకూ రవణతో పెద్దగా ఏం మాట్లాడలేదు గోపాలరావు. తను తలుపు వేసొచ్చిన కాస్సేపటికి ...

“పేరేమిటన్నాడు....”

“పేరెందుకులెండి....” అంది నవ్వుతూ.

"ఫరవాలేదు, చెప్పు....అనిమరోసారి అడిగాక.

"రవణ...." అంది.

"ఆ తర్వాత గడిచిన గంటలో అంత మాత్రం మాటలూ జరగలేదు. అటు జరుగు....యిటు జరుగు .... అనుకోటం తప్ప.

ఇప్పుడు మాట్లాడా లనిపించినా ,ఏం మాట్లాడటానికి తోచలేదు గోపాలరావుకి. ....చివరికి. ..

"సినిమాలు బాగా చూస్తావా...." అన్నాడు.

"ఓ" అంది రవణ....అని తనేచా గా పేపు వాటిగురించి మాట్లాడింది....సినిమా హీరోల గురించి .... కారులో సరపాల గురించి సినిమా కథల్లో పేదవాళ్ళకి గబుక్కుని అదృష్టాలు రావడం గురించి.... యిలా....

మళ్ళీ ఉత్సాహం తెచ్చుకోవాలనే ప్రయత్నంలో గోపాలరావు రవణ మాటల్ని వినీవిన్నట్టు వింటున్నాడు.

ఆలా వింటూనే.... "యిదివరకు వాళ్ళకన్నా చాలా హుషారుగా ఉంది" అనుకున్నాడు రవణ గురించి. ఆ మసక వెలుగులో ఓ సారి పరీక్షగా చూశాడు. పాతికేళ్ళైనా ఉంద నుకున్నాడు. రంగే మిటో సరిగ్గా తెలియక పోయినా. నలుపు కాదనుకున్నాడు.

## టాకబిలిటీ

మెయిల్లో ప్రయాణం చేస్తున్న యిద్దరు - గంటల తరబడి మాట్లాడుకున్నారు. విసుగెత్తి నోళ్ళు మూసుకున్నారు. కొంత సేపటికి:

"ఎవరేం చెప్పినా అందులో సగమే సత్యమని నమ్ముతాను నేను." అన్నాడు మొదటతను.

రెండవతను గతుక్కుమన్నాడు. "మీరేం చేస్తుంటారు?" అనడిగాడు.

"అడ్వకేటు." అన్నాడతను.

రెండవతను కొంచం తమాయించుకొని. "నేను మీలా తొందర పడను. రెండు సార్లు చెబితేగాని నమ్మను." అన్నాడు.

ఈసారి మొదటతని ముఖం పాలిపోయింది. "మీరేం చేస్తుంటారు?" అడిగాడు.

"జడ్జి ." ముక్తసరిగా జవాబిచ్చాడు.

—అనుపమ

రెండో గంట. మొదటి గంటలా కాకుండా నెమ్మదిగా గంటన్నరలా గడిచింది.

ఇంకో అరగంట గడిచాక నెమ్మదిగా తయారయ్యాడు గోపాలరావు. నారయ్య కోసం ఎదురుచూస్తూ.

"అవును.... మీ ఆయన పని చేస్తుండగా.... నువ్వెందుకు ఇలా చెయ్యటం ...." అన్నాడు.

రవణ దగ్గరగానే ఉంది. నెమ్మదిగా గొణుగుతున్నట్టు చెప్పింది సమాధానం.

"ఆడపిల్ల, మరిది. అత్తా... అందరం కలిపి యింటికి ఏడుగురం. వాడిసంపాదన గట్టిగా తిండికే చాలదు.... అంది.... అని కాస్సేపాగి,

"అదీగాక .... ఆడు పొద్దున్నించీ గొడ్డులా పనిచేసి, అర్ధరాత్రి కెప్పుడో బాగా తాగొస్తాడు. ఈ ధ్యాసే ఉండదు.... ఉన్నా ఏ సరదా, సరసం ఉండదు....', ఏడుపులాంటి నవ్వు నవ్వేస్తూ అంది రవణ.

తలూపటంతప్ప ఏం సమాధానంచెప్ప లేదు గోపాలరావు. రవణ చెప్పిన సినిమా కబుర్లు విన్నట్టే అదీ విన్నాడు. నారయ్య వచ్చేక బైటికొచ్చేసి ఒక్కడూ తనఇంటి వేపు నడుస్తుంటే. రవణ చెప్పినమాటలు అక్కడొటి, అక్కడొటి గుర్తొచ్చాయి కేవలం కబుర్లలా.

చదువుకున్న వాడిగా. కొన్ని వందల మంది పనిచేస్తున్న జూట్ మిల్ మేనేజరుగా.... ఎప్పుడేనా జరిగే వర్కర్స్ ట్రేడ్‌యూనియన్ నాయకులకు ఫాక్టరీవాళ్ళతో రాజీ కుదిర్చే పెద్దమనిషిగా.... ఆ వూళ్ళో చలామణీ అవుతున్న గోపాలరావులో రవణ మాటలు ఏమాత్రం కదలిక కదిలించలేదు.

పదేళ్ళక్రితం మిల్లులో రోజూ జరిగే పనికన్నా ఈ నాడు రోజూ జరిగేపని పదిరెట్లెక్కువ. కాని వర్కర్ల సంఖ్యలో మూడొంతుల పెంపుకూడా లేదు. ఈ విషయం గోపాలరావుకీ తెలుసు... తెలిసి కూడా రవణ మాటలు .... అతనిలో ఏమాత్రం కదలిక కలిగించలేదు. తన మిల్లులో పనిచేసే కూలీ రోజూ మోస్తున్న శ్రమ ఎంత? వాడి బతుకు గడుస్తున్న తీరేమిటి అన్నవి ఆలోచించాల్సినబాధ్యత లేని మనిషి విన్నట్టు విన్నాడు రవణ మాటల్ని....

